గుడిపల్లి పాఠశాలను కలెక్టర్ తనిఖీ

విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్

నాగర్‌కర్నూల్ రూరల్, జనవరి 22 : మండలంలోని గుడిపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను, వంటగదులు, సామగ్రిని కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల ఆరోగ్యం, బోధన మరింత మెరుగుపర్చాలని ఆదేశాలు జారీచేశారు. పాఠశాలల్లో వసతులు, మధ్యాహ్నభోజన పథకంలో నాణ్యత వంటి అంశాల్లో ఎలాంటి లోపాలు లేకుండా ఉండాలని ప్రత్యేకంగా తెలిపారు. పాఠశాలలు విద్యార్థుల భౌతిక అవసరాలకనుగుణంగా వసతులు కల్పించాలని, ప్రతి తరగతి గది పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవడం తోపాటు విద్యార్థులు కూర్చోవడానికి, చదువుకోవడానికి తగిన వాతావరణం ఉండాలని స్పష్టం చేశారు. మధ్యాహ్న భోజన పథకంలో విషయంలో విద్యార్థులకు సరైన పౌష్టికాహారాన్ని అందించడం అత్యంత ప్రధానమని పేర్కొన్నారు. భోజనానికి ఉపయోగించే కూరగాయలు, బియ్యం, ఇతర పదార్థాల నాణ్యతను ఖచ్చితంగా పరిశీలించాలని వాటిని సరైన రీతిలో అందుబాటులో ఉంచాలని ఈ చర్యల అమలుతో విద్యార్థుల ఆరోగ్యం మరింత మెరుగుపర్చడం తోపాటు వారి విద్యా ప్రగతికి అనుకూలమైన వాతావరణం ఏర్పడుతుందన్నారు. రోజువారి మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వివిధ పోషక పదార్థాలతో కూడినదిగా ఉండాలని ఉపాధ్యాయులు, అధికారులు, మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు ఈ ఆదేశాలను పాటించి విద్యార్థుల సంక్షేమానికి కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు ఇవ్వాలని సూచించారు. పదోతరగతి సిలబస్ ఏ స్థాయిలో జరుగుతున్నదని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు సూచించారు.

పల్లె దవాఖాన వసతులపై అసంతృప్తి

మన్ననూర్ రికార్డులను పరిశీలిస్తున్న కేంద్ర బృందం

అమ్రాబాద్ జనవరి 22 : మండలంలోని మన్ననూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన పల్లె దవాఖానను తమిళనాడుకు చెందిన జాతీయ జనాభా పరిశోధబృందం బుధవారం సందర్శించారు. కేంద్రప్రభుత్వం ద్వారా పల్లె దవాఖానలకు అందేనిధులు ప్రజలకు ఏ విధంగా ఉపయోగపడుతున్నాయని, ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకుంటున్నారా లేదా అనే అంశంపై తమిళనాడుకు చెందిన బృందం పరిశీలించారు. ఈ పరిశీలనలో పల్లె దవాఖానకు ప్రజలు వచ్చే పరిస్థితులే లేవని తెలంగాణ ప్రభుత్వ హయాంలో పల్లె దవాఖానాలను పట్టించుకునే నాథుడే లేడని ప్రజల ద్వారా వాళ్ళ దృష్టికి వచ్చినట్లు వారు తెలిపారు. పల్లె దవాఖానాల మీద వైద్యుల పర్యవేక్షణ లోపం ఉందని ప్రజల నుంచి సమాచారం అందినట్లు వారు తెలిపారు. పూర్తి నివేదికను కేంద్రానికి పంపనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో తమిళనాడు బృందం వైద్యులు కవిత, మాళవిక పాల్గొన్నారు.

క్రేన్‌పై నుంచి కిందపడి కార్మికుడికి తీవ్రగాయాలు

చికిత్స పొందుతున్న గుర్రం రాములు

దోమలపెంట, జనవరి 22 : క్రేన్‌పై నుంచి కిందపడి వ్యక్తికి తీవ్రగాయాలైన ఘటన జెన్‌కో జలవిద్యుత్ కేంద్రంలో బుధవారం చోటుచేసుకున్నది. తోటికార్మికుల వివరాల ప్రకారం.. జెన్కో కాలనీలో చెట్లు నరుకుతుండగా ఆర్టిజన్ గుర్రంరాములు (57) ప్రమాదవశాత్తు క్రేన్‌పై కిందపడి కాళ్ళుచేతులు విరగడంతో తీవ్రగాయాలయ్యాయి. వెంటనే హుటాహుటిన జెన్‌కో దవాఖానకు తరలించి ప్రథమచికిత్స చేసి అనంతరం హైదరాబాద్ హైటెక్ సిటీలోని యశోద దవాఖానకు తరలించారు. అక్కడ వైద్యపరీక్షలు చేసి చికిత్స అందిస్తున్నారు. ఇటువంటి రిస్కుపని చేసేటప్పుడు కార్మికులకు సేఫ్టీ పరంగా సూచనలు ఇవ్వాల్సిన బాధ్యత అధికారులకు ఉంటుంది. అధికారులు పట్టించుకోకపోవడం వలనే ప్రమాదం జరిగిందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఉపాధ్యాయుల సబ్జెక్టులవారీగా శ్రద్ధ వహించాలి

● **జిల్లా విద్యాధికారి రమేశ్‌కుమార్**

తాడూరు, జనవరి 22 : త్వరలో రాబోయే వార్షిక పరీక్షలకు విద్యార్థులందరిలో సబ్జెక్టుల వారిగా మంచి ఫలితాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాధికారి రమేశ్‌కుమార్ తెలిపారు. బుధవారం మండలంలోని పాపగల్, సిర్సవాడ, ఇంద్రకల్ గ్రామాల్లోని పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాపగల్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం సిర్సవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆకస్మిక తనిఖీ చేసి రానున్న 55రోజుల్లో పదోతరగతి వార్షిక పరీక్షలు ఉన్నాయని అందుకు విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా సంసిద్ధులు చేయాలని సూచించారు. ఇంద్రకల్ పాఠశాలలో జరుగుతున్న ఆటల పోటీలను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పోప్‌గల్‌లో భోజనాన్ని పరిశీలిస్తున్న డీఈవో

PUBLIC NOTICE

It is here by informed to General public My Client Smt. Gorentla Vasantha D/o. Sathyanarayana aged: 39 years, occcu: House wife R/o. Rachalapally village, Urkonda Mandal, Nagarkurnool Dist, Telangana State is the owner & Possessor of Open Plot No. 23 an admeasuring 80 Sq.Yards in Sy.No. 770, Situated at Shivajyothi Nagar-2, Kalwakurthy Town/Municipality Limits of Kalwakurthy Mandal, Nagarkurnool Dist, Telangana State but On 10-01-2025 while she was get down at Urkonda Bus Stop from RTC Bus She was lost/mis-placed her above Open Plot Original Registered Sale Deed vide Document No. 4042/2004 and even after her through search and efforts it was not traced out. as such if anybody have seen or found the above mentioned Original Registered Sale Deed vide Document No. 4042/2004 the same may informed or handover to the below address, the informer will get appropriate reward.

J. SHANKARAIAH Advocate / Notary
Kalwakurthy Town & Mandal, Nagarkurnool Dist. TS
Cell Nos. 9394825107, 9110311077

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★ త్రినేత్ర హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. Ph: 8520980099 / 8520874499.
NT-327009-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలి

- **కలెక్టర్ సంతోష్, ఎస్పీ రఘునాథ్**
- **రోడ్డు భద్రతా మాసోత్సవంలో.. ర్యాలీ**

అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్, ఎస్పీ వైభవ్ రఘునాథ్

నాగర్‌కర్నూల్, జనవరి 22 : రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ సంతోష్, ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా బుధవారం రవాణాశాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో పోలీస్‌స్టేషన్ నుంచి అంబేద్కర్ కూడలి వరకు పోలీస్, రోడ్డురవాణా సంస్థ, డీటీవో శాఖల సిబ్బంది, విద్యార్థులు, పోలీస్‌సిబ్బందితో అవగాహన ర్యాలీ ఏర్పాటు చేయగా, కలెక్టర్, ఎస్పీలు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం అంబేద్కర్ కూడలి వరకు చేరుకున్నారు. ప్లకార్డులతో విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పాఠశాల, కళాశాల విద్యార్థులకు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ప్రతి వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని, విధిగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు. చిన్నపాటి ప్రమాదాలకు గాయాలపాలై, ప్రాణనష్టం జరిగిన ఘటనలను గుర్తు చేశారు. గతేడాదిలో వివిధ కారణాల చేత హత్యలకు గురైన వారు 40మంది అయితే, వివిధ రోడ్డు ప్రమాదాల ద్వారా 184 మృతి చెందినట్లు గుర్తు చేసుకున్నారు. ప్రమాదాలతో కాళ్ళు చేతులు విరిగి చేతులు పోగొట్టుకొని ఆసుపత్రుల పాలవుతున్నారని, దీంతో కొద్దిపాటిగా దాచుకున్న డబ్బును కూడా ఆసుపత్రులకు ఖర్చు చేయడంతో కుటుంబాలు వీధిన పడుతున్నాయన్నారు. కుటుంబంలో పెద్దదిక్కును కోల్పోయి ఎలాంటి బాధ ఉంటుందో ప్రతిఒక్కరూ తెలుసుకొని రోడ్డుపైకి రావాలని సూచించారు. జిల్లాలో ఇవేవీ జరగకుండా తగు చర్యలు తీసుకుంటూ పోటిలో భాగంగానే నెల రోజులపాటు అవగాహన కార్యక్రమాలను వివిధ రూపాల్లో నిర్వహిస్తున్నామన్నారు. ప్రతిడ్రైవర్ తన బస్సులో ఉన్న కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని విధులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ప్రతిఒక్కరూ వారి కుటుంబానికి ఎంతముఖ్యమో తెలుసుకొని నడుచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా డ్రంకెన్‌డ్రైవ్ చేయరాదన్నారు. ప్రమాదాలబారిన పడి మరణిస్తున్న వారు 20 నుంచి 35 ఏండ్ల మధ్య వయస్సు ఉన్నవారే ఉండడం దురదృష్టకరమన్నారు. వాహనంతో రోడ్డుపైకి వచ్చినవారు జాగ్రత్తలు పాటిస్తూ నిబంధనల మేరకు వాహనాలను డ్రైవ్ చేయాలన్నారు. ద్విచక్ర వాహనంపై ఇద్దరు మాత్రమే ప్రయాణించాలని, ముగ్గురు, నలుగురు వాహనంలో ప్రయాణించరాదని, అలా ప్రయాణించినప్పుడు ఏదైనా జరగరానిది జరిగితే మిమ్మల్ని మీ కుటుంబ సభ్యులు మిస్సవుతారన్నారు. ఓవర్‌టేక్, ఓవర్‌స్పీడ్ వంటివి చేయడం వల్ల అధికంగా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. హెల్మెట్ పెట్టుకోవడంపై అవేర్‌నెస్ కల్పించడంలో భాగంగా ఎస్పీ, కలెక్టరేట్ కార్యాలయాకు వచ్చే అధికారురు కానీ, సిబ్బందిని కాని తప్పనిసరిగా బైక్ నడిపినపుడు హెల్మెట్ పెట్టుకోవాలని సూచించారు. ప్రతిఒక్కరూ హెల్మెట్ ధరిస్తేనే అన్ని శాఖల అధికారులను కార్యాలయాల్లోని రానిస్తున్నట్లు తెలిపారు. పాఠశాల స్థాయి విద్యార్థులకు సైతం ప్రమాదాల నివారణపై పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మైనర్లకు వాహనాలు నడిపించి పట్టుబడితే తల్లిదండ్రులు జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందన్నారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులకు కలెక్టర్, ఎస్పీ హెల్మెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రామేశ్వర్, డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ కనకయ్య, ఎస్సై గోవర్ధన్, ఆర్టీసీ డీఎం, డీటీవో బాలునాయక్ పాల్గొన్నారు.

రసాభాసగా గ్రామసభలు

తాడూరు : అంతారంలో గ్రామసభ రద్దుకు తీర్మానం చేస్తున్న గ్రామస్తులు

- **ఇందిరమ్మ ఇండ్లపై అసంతృప్తి**
- **కొల్లాపూర్ హామీలఅమలుపై కొట్లాట**
- **నామమాత్రంగా గ్రామసభలు**
- **రుణమాఫీలపై నిలదీతలు**

కల్వకుర్తి, జనవరి 22 : మండలంలోని బుధవారం ఇందిరమ్మ గ్రామసభలు కొనసాగాయి. గ్రామసభలో సంక్షేమ పథకాల్లో తమపేర్లు రాలేదని నిరసన వ్యక్తం చేయడంతో వారి నుంచి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. జాబితాలో పేర్లు లేని వారు తిరిగి దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు.

అర్హులకు పథకాలు ఇవ్వాలి

● **ఎమ్మెల్యేతో రాచూర్ గ్రామస్తులు**

వెల్దండ, జనవరి 22 : అర్హులందరికీ రైతుభరోసా, రేషన్‌కార్డులు అందించాలని రాచూర్ గ్రామస్తులు ఎమ్మెల్యే నారాయణరెడ్డి కోరారు. ఈ సందర్భంగా.. ఇందిరమ్మ కమిటీలో కేవలం కాంగ్రెస్ కార్యకర్తలకే అవకాశం ఉంటుందా అని తాసీల్దార్ కార్తికుమార్‌ను గ్రామస్తులు సురేశ్‌రెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి ప్రశ్నించారు.

ఊర్కొండ నిలదీతలు..

ఊర్కొండ, జనవరి 22 : మండలంలోని ఊర్కొండపేట, మాధారం రాంరెడ్డిపల్లి గ్రామాల్లో గ్రామసభల్లో చెదురు ముదురు ఘటనలతో ప్రారంభమయ్యాయి. మాధారంలో రైతులు అధికారులను నిలదీయడంతో కాసేపు రసాభసాగా మారింది. పోలీసులు రావడంతో కాసేపు రైతువేదిక అంతా గోలగా మారింది. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు ధ్యాప వీరారెడ్డి మాట్లాడుతూ.. మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డిపై తీవ్రవిమర్శలు చేశారు. ఊర్కొండపేటలో అధికారులకు మహిళా రైతులు నుంచి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. రేషన్‌కార్డు లిస్టులో అధికారపార్టీకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారని మహిళలు అధికారులను నిలదీశారు.

నామమాత్రంగా గ్రామసభలు

వంగూరు, జనవరి 22 : మండలంలోని వివిధ గ్రామాల్లో గ్రామసభలు నామమాత్రంగా సాగుతున్నాయి. మధ్యాహ్నం నిర్వహించడంతో ప్రజలు వ్యవసాయ పనులు చేసుకుంటుండటంతో హాజరు కాలేదు. ఏ గ్రామంలో చూసిన కేవలం కాంగ్రెస్ కార్యకర్తలే కొంత మంది హాజరయ్యారు.

కొల్లాపూర్‌లో హామీల అమలుకు కొట్లాట

కొల్లాపూర్ రూరల్, జనవరి 22 : మండలంలో బుధవారం పలు చోట్ల జరిగిన గ్రామసభల్లో సంక్షేమపథకాల కోసం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలుచేయాలని అధికారులను, అధికారపార్టీ నాయకులను నిలదీశారు. ఎన్మన్‌బెట్ల గ్రామంలో బీఆర్‌ఎస్ నాయకులు సురేందర్‌రావు ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలపై అధికారులను నిలదీశారు. కుడికిళ్ల గ్రామసభలో స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకున్నది. లబ్ధిదారుల్లో అధికారపార్టీ వారే ఉన్నారని, అర్హతఉన్న లబ్ధిదారులను గుర్తించలేదని మాజీ ఎంపీటీసీ కొండ్ర బిచ్చయ్య నిలదీయడంతో ప్రజలు తోడవ్వడంతో గందరగోళం నెలకొన్నది. దీంతో పోలీసులు గ్రామ సభ నుంచి బలవంతంగా బీఆర్ఎస్ నాయకులను బయటకు లాక్కొనివెళ్లారు.

ఇండ్లలిస్టు అసంతృప్తి..

పెద్దకొత్తపల్లి, జనవరి 22 : ఆయాగ్రామాల్లో ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న లిస్టులో పేరులేని లబ్ధిదారులు అసంతృప్తి వ్యక్తం చేశారు. సభలన్నీ అధికారపార్టీ నాయకులే నడిపించారు.

ప్రజల కోసం ప్రజాపాలన

బల్మూరు, జనవరి 22 : ప్రజాసమస్యల పరిష్కారానికి గ్రామసభలను నిర్వహిస్తున్నామని అదనపు కలెక్టర్ అమరేందర్ అన్నారు. బుధవారం ఆయా గ్రామాల్లో గ్రామ సభల్లో పాల్గొన్నారు.

రుణమాఫీపై నిలదీతలు

నాగర్‌కర్నూల్ రూరల్, జనవరి 22 : మండలంలోని శ్రీపురం పంచాయతీ కార్యాలయం దగ్గర గ్రామసభ నిర్వహించారు. కొందరు రైతులు తమ డాక్యుమెంట్లు అన్ని సక్రమంగా ఉన్న రుణమాఫీ కాలేదని అధికారులతో ఘర్షణకు దిగారు. ప్రజాపాలనలోని దరఖాస్తులు ఎక్కడ పోయాయని నిలదీశారు.

వెల్దండ : రాచూర్‌లో ఎమ్మెల్యేతో పథకాలపై మాట్లాడుతున్న ప్రజలు

కొల్లాపూర్ : కుడికిళ్ల గ్రామ సభలో నెలకొన్న గందరగోళం

కాంగ్రెస్‌నాయకులకేనా..

తాడూరు, జనవరి 22 : మండలంలో ఆయా గ్రామాల్లో గ్రామసభలు రసాభాసగా మారుతున్నాయి. అంతారం గ్రామంలో మాత్రం సంక్షేమ పథకాల ఎంపికలో అర్హులను గుర్తించకుండా ఇష్టానుసారంగా వ్యవహరించారంటూ గ్రామస్తులు ఆందోళన చేశారు. దీంతో తాసీల్దార్ కిరణ్మయి సర్దిచెప్పినా.. ససేమీరా అంటూ గ్రామ ప్రజలు గ్రామసభను రద్దు చేయాలని తీర్మానం చేసి పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రాన్ని అందజేశారు.

అర్హులు దరఖాస్తు చేసుకోవాలి : కలెక్టర్

నాగర్‌కర్నూల్, జనవరి 22 : అర్హులైన వారందరూ దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ సంతోష్ తెలిపారు. పెద్దాపూర్, 13వ వార్డులో నిర్వహించిన కలెక్టర్ హాజరయ్యారు. కార్యక్రమంలో నోడల్ అధికారి నరేందర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నరేశ్‌బాబు, పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

చారకొండ: జనవరి 22 : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడం లక్ష్యమని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. బుధవారం ఆయాగ్రామాల్లో పథకాలపై గ్రామసభలు నిర్వహించారు. చారకొండలో నిర్వహించిన ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు.

అనుమతి పత్రాలు ఇవ్వండి

తిమ్మాజిపేట, జనవరి 22 : గ్రామసభల్లో అర్హులకు మంజూరు కావడం లేదని ప్రజలు అధికారులకు నిలదీశారు. ఆర్సీతండాలో రుణమాఫీ, రేషన్‌కార్డులపై ప్రశ్నించారు. చాలామందికి మాఫీ కాలేదని ప్రశ్నించగా, వాటి కోసం వచ్చామని ఆర్డీవో సురేష్, ఎంపీడీవో లక్ష్మీదేవి సమాధానం ఇవ్వగా,ఇక్కడే మంజూరు చేసి పత్రాలు ఇవ్వాలని పట్టుబట్టారు. అధికారులు వారికి నచ్చజెప్పేందుకు విఫలయత్నం చేశారు. స్థానికులు వినకపోవడంతో చివరకు పోలీసులు జోక్యం చేసుకున్నారు.బావాజీపల్లిలో రుణమాఫీ రాలేదని, రేషన్‌కార్డులు చాలామందికి రావాలన్నారు. దీంతో అధికారులు దాటవేశారు.


మిట్టసదగోడులో గ్రామసభకు నామమాత్రంగా హాజరైన గ్రామస్తులు

నాగర్‌కర్నూల్: శ్రీపురంలో రుణం ఎందుకు మాఫీ కాలేదని నిలదీస్తున్న మహిళ

మోహన్ భగవత్‌పై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

అమ్రాబాద్, జనవరి 22 : మండలకేంద్రంలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆర్ఎస్ఎస్ మోహన్‌భగవత్‌పై ఎన్ఎస్‌యుఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లవెల్లి యశ్వంత్ ఆధ్వర్యంలో ఎస్సై రజితకు బుధవారం ఫిర్యాదును అందజేశారు. మనదేశ స్వాతంత్ర్య సమరయోధుల పోరాటాలను అవమానిస్తూ దేశ సౌభాతృత్వాన్ని దెబ్బతీస్తూ రామమందిర ప్రతిష్ఠాపన సమయంలోనే భారతదేశానికి నిజమైన స్వాతంత్ర్యం సాధించిందని మోహన్‌భగవత్ పేర్కొనడం సరికాదని ఎన్ఎస్‌యూఐ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పవన్, జగన్, మండల హరినారాయణగౌడ్, శ్రీకాంత్, శివ, ఖైరత్, ఆదిల్ పాల్గొన్నారు.

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

బిజినేపల్లి బాలుర ఉన్నత పాఠశాలలో 1970-71 పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకొన్నారు. 54ఏండ్ల తర్వాత కలుసుకున్న వారు నాటి జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. ఈసందర్భంగా తోటి విద్యార్థులైన వారు నలుగురు మృతి చెందడంతో వారికి నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో తిరుపతిరెడ్డి, సువాసిని, పురుషోత్తం, సుదర్శన్‌రెడ్డి, రంగనాథం, శ్రీనివాస్‌రెడ్డి, శేషవాచార్యులు, రమాదేవి, వేదవతి, సుభాషిణి తదితరులు ఉన్నారు. – బిజినేపల్లి, జనవరి 22

సీసీ రోడ్డు పనులు పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్

సీసీ రోడ్డు పనులను నాణ్యతగా చేపట్టాలి

కల్వకుర్తి, జనవరి 22 : అభివృద్ధి పనులను నాణ్యతగా చేపట్టాలని మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం కాంట్రాక్టర్‌కు సూచించారు. పట్టణంలో 6వవార్డు సిలార్‌పల్లిలో చేపట్టిన సీసీ రోడ్డు పనులను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో అప్పటి పురపాలక శాఖమంత్రి కేటీఆర్ కల్వకుర్తి మున్సిపాలిటీ అభివృద్ధికి టీయూఎఫ్‌ఐడీసీ ద్వారా రూ.10 కోట్లు మంజూరు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. పట్టణ అభివృద్ధికి మంజూరుచేసిన కేటీఆర్‌కు మున్సిపాలిటీ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో వార్డు ప్రజలు శ్రీను, శ్రీనివాస్‌రెడ్డి, సూరి, మల్లేశ్, పరమేశ్, శేఖర్ కృష్ణయ్యతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పట్టణాభివృద్ధికి కృషి చేద్దాం: ఎమ్మెల్యే

ఎమ్మెల్యేను సన్మానిస్తున్న కౌన్సిలర్లు

అచ్చంపేట టౌన్, జనవరి 22 : అచ్చంపేట మున్సిపాలిటీ అభివృద్ధికి అందరం కలిసి కృషి చేద్దామని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. బుధవారం పట్టణంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మున్సిపాలిటీ అభివృద్ధికి పట్టణంలో వివిధ వార్డుల్లో పెండింగ్ పనులు అసంపూర్తిగా నిలిచిపోయిన పనులకు నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి రూ.2కోట్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. కౌన్సిలర్లు తమ వార్డుల్లో ఉన్న సమస్యలను ఎమ్మెల్యే, మున్సిపల్ కమిషనర్, చైర్మన్ దృష్టికి తీసుకురావాలని అన్నారు.

భవనకార్మికుల సమస్యలను పట్టించుకోవాలి

బీఎన్ఆర్‌కేఎస్ మహాధర్నా పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

ఉప్పునుంతల, జనవరి 22 : రాష్ట్రవ్యాప్తంగా భవన నిర్మాణ రంగాల కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని బీఎన్ఆర్‌కేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు హరిశ్చంద్ర డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో బీఎన్ఆర్‌కేఎస్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 3న హైదరాబాద్‌లో తలపెట్టిన మహాధర్నా పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నో ఏండ్లుగా భవన నిర్మాణ కార్మికులు సమస్యలను ఎదుర్కొంటున్నారని, వారి జీవితాల్లో ఎలాంటి మార్పులు రాక దుర్భరమైన జీవితాన్ని అనుభవిస్తున్నారని, ప్రభుత్వం పట్టించుకుకోకపోతే పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు సీమన్, తిరుపతయ్య, నిరంజన్, మల్లేశ్, రామ స్వామి, రాంచంద్రయ్య, బాల స్వామి, ఖాసీం, సాలయ్య తదితరులు పాల్గొన్నారు.

కందిసాగుతో అధిక దిగుబడులు

బిజినేపల్లి, జనవరి 22 : గింజరకం పంటలను సాగు చేసుకుంటే తక్కువ పెట్టుబడితో ఎక్కువ పెట్టుబడి సాధించవచ్చని కేవీకే కోఆర్డినేటర్ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఖానాపుర్ గ్రామంలో కందిపంటలో సామూహిక క్షేత్రప్రదర్శన ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఏడాది జాతీయ ఆహారభద్రత పథకం ఆర్థిక సాయంతో పాలెం కేవీకే ఆధ్వర్యంలో కందిపంటకు సంబంధించి నాణ్యమైన విత్తనాలను రైతులకు ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు ఆదిశంకర్, శైల, రాజశేఖర్, రామకృష్ణ రైతులు ఉన్నారు.

నిత్యం అందుబాటులో ఉండాలి

బిజినేపల్లి, జనవరి 22: విద్యుత్ సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాల్లో అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించాలని విద్యుత్ శాఖ ఎస్ఈ బాలరాజు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని విద్యుత్‌శాఖ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యుత్ బకాయిలు ఎప్పటికప్పుడు వసూలు చేయాలని సూచించారు. సమస్యలు ఉంటే తక్షణమే స్పందించాలన్నారు. గృహజ్యోతి పథకానికి సంబంధించి ఎవరైనా దరఖాస్తులు చేసుకునే వారు ఉంటే వెంటనే దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎఫ్‌సీఏవో పార్థసారథి, ఏఈ రాకేశ్‌రెడ్డి, సబ్ ఇంజినీర్ శ్రీకాంత్, ఫోర్‌మెన్ రాంచందర్ ఉన్నారు.

ఒక్క ఫారమ్ రూ.10లు ...

బల్మూరు, జనవరి 22 : కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు పథకాల పేరుతో గ్రామాల్లో ఉన్న జిరాక్స్‌లకు పైసలు పెట్టడం జరుగుతుందని గ్రామసభల దగర ప్రజలు, మహిళలు బుధవారం చర్చించుకుంటున్నారు. ప్రభుత్వం మళ్లీ గ్రామాల్లో గ్రామసభలను పెట్టడంతో జిరాక్స్ కేంద్రాల దగర వ్యాపారులు ఒక్క ఫారమ్ ధర రూ.10లు పెట్టి ప్రజలు కొనుగోలు చేస్తున్నారు. రెండోరోజు కొండనాగుల, బల్మూరు, చెన్నారం, రామాజీపల్లి, కొత్తపల్లి గ్రామంలో రూ.10నుంచి 15లు వసూలు చేశారని ప్రజలు వాపోయారు.

జాతీయస్థాయి ఒలింపియాడ్‌లో ప్రతిభ

ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

అచ్చంపేట రూరల్, జనవరి 22 : జాతీయ స్థాయిలో నిర్వహించిన క్యాట్ ఒలింపియాడ్ ఎగ్జామ్స్‌లో పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు నిర్వాహకులు భాస్కర్‌రెడ్డి బుధవారం తెలిపారు.

ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించి ప్రశంసాపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.